విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు

శనివారం 1, మార్చి 2025

ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం: ప్రకృతి వ్యవసాయ సాగుపై వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కన్వర్జెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని వ్యవసాయ, ఉద్యానవన, పట్టు, వెలుగు, డ్వామా తదితరశాఖలకు చెందిన జిల్లాస్థాయి, క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఏడాదిలో మూడు పంటలు పండించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఆదేశించారు. రైతుల ఆరోగ్యానికి ప్రకృతి వ్యవసాయ సాగు ద్వారా పండిస్తున్న పంటలు ఎంతో ఉపయోగకరమని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే ప్రకృతి వ్యవసాయ సాగును గణనీయంగా పెంచాలన్నారు. దీనికోసం ఉపాధి హామీ పథకంకింద వర్మీ కంపోస్టులు, ఫార్మ్ పండ్స్, చెక్ డ్యామ్స్, చెరువుల పునరుద్ధరణ వంటివిచేపట్టాలని సూచించారు. వాటికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి తమకు సమర్పించాలని, ప్రతిపాదించిన పనులను ఈఏడాది మే నెలాఖరులోగా కల్పించాలని, ఆ దిశగా ప్రణాళికలు రచించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.షణ్ముఖ రాజు, జిల్లా ఉద్యాన వన శాఖాధికారి బి.శ్యామల, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా.ఎస్.మన్మధరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వై.సత్యం నాయుడు,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.శ్రీనివాస్ రాజు, వ్యవసాయ, ఉద్యానవన అధికారులు, విస్తరణాధికారులు, ఏపీసీఎన్ఎస్ అదికారులు, సిబ్బంది, జట్టు స్వచ్ఛంద సంస్థ ట్రస్టీ పారినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

చేతి పంపులకు మరమ్మతులు

విశాలాంధ్ర - మక్కువ: మండలంలోని పంచాయతీలో వేసవిలో తాగునీటి సమస్య లేకుండా 45 రోజులపాటు చేతి పంపుల నిర్వహణ కార్యక్రమం రూపొందించారు. మండలంలో గల 426 చేతు పంపులను షెడ్యూల్లో గల తేదీల ప్రకారంగా గ్రామంలో ఉన్న చేతి పంపులు పరిశీలించి మరమ్మతులకు గురైనట్లయితే, వాటి యొక్క విడి భాగాలను మార్పు చేయడం జరుగుతుందని ఎంపీడీవో డిడి స్వరూపరాణి తెలిపారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

విశాలాంధ్ర - వీరఘట్టం: ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో బి.వెంకటరమణ సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణాలు, పంట కుంటల నిర్మాణాలు, పశువుల కొట్టాలు నిర్మాణాలు త్వరిత పూర్తి చేయాలని, ప్రతి ఒక్క కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.సత్యం నాయుడు, సాంకేతిక క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగేదేమీ లేదు

విశాలాంధ్ర - బలిజిపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఎస్సీలకు ఒరిగిందేమి లేదని దళిత బహుజన సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉత్తరాంధ్ర ఇన్చార్జి నల్లబారిక కామేశ్వరరావు అన్నారు. ఈ బడ్జెట్లో ఎస్సీలకి నిరుద్యోగులకు సంతృప్తికరంగా లేదని అన్నారు. ఎస్టీలకు, బీసీలకు నిధులు కేటాయించలేదని అన్నారు. చంద్రబాబు మోసకారితనం రాష్ట్ర ప్రజలకు అర్థమవుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

కురుపాం పంచాయతీలో ఏనుగుల సంచారం

విశాలాంధ్ర - కురుపాం: అడవి ఏనుగుల గుంపు శుక్రవారం ఉదయం కురుపాం మేజర్ పంచాయతీ పరిధిలోని పూతిక వలస సమీపంలోని పొలాల్లో సంచరించాయి. ఎప్పుడు ఎవరి తోటలు నాశనం చేస్తాయో, ఎవరి ఇళ్ళు ఆస్తులు ధ్వంసం చేస్తాయో తెలియక పూతిక వలస, సీతంపేట, కాటందొర వలస, కస్పాగదబవలస, పాతకురుపాం గ్రామాల్లో ప్రజలంతా భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు తక్షణమే ఏనుగుల తరలింపు చర్యలు తీసుకుని తమ ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం: డీఈఓ

విశాలాంధ్ర - జియ్యమ్మవలస: పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్ ఎగ్జిబిషన్స్ విద్యార్థుల ఆలోచనలకు మేధ స్సును వెలికి తీసే ఒక చక్కని ప్రక్రియ అని ఇది వారి భవిష్యత్తుకు చక్కని పునాది అని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్. తిరుపతి నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన బీజేపురం, జియ్యమ్మ వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్స్ ఆయన తిల కించారు. అనంతరం బీజేపురంలో పాఠ శాల రికార్డులను పరిశీలించిన ఆయన పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఈ ఏడాది 10వ తరగతి విద్యార్థుల పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈయన వెంట మండల విద్యా శాఖ అధికారి 2 ముదిలి శ్రీనివాసరావు, జియ్యమ్మవలస, బీజేపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెఎఎస్ కుమార్, రఘురామరాజు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు గుంట్రెడ్డి వెంకటనాయుడు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సీసీ రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర - సీతానగరం: నియోజక వర్గంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరగడమే గాక గ్రామాల్లో సిసి రోడ్లు, కాలువల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూరంపేట గ్రామ పంచాయతీకి పది లక్షల రూపాయలు మంజూరు చేయడంతో సూరం పేటలో ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, ఒకవైపు కాలువ నిర్మించారు. మరిపివలస గ్రామంలో కోపరేటివ్ బిల్డింగ్ నుండి మండల సింహాచలం ఇంటి వరకు 80 మీటర్ల పొడవు సీసీ రోడ్డు, కుడి వైపు కాలువ నిర్మించడం జరిగిందని నాయకులు కెఎస్ఆర్, జక్కుపకీరు నాయుడు, తాన్న సత్యనారాయణ, మర్రావు సత్య నారాయణ, బొంగు సురేష్, పోల శ్రీనివాసరావు, పెంట భాను, బోగిల గుప్తాదిత్య పట్నాయక్, మర్రావు యోగేశ్వరరావులు తెలిపారు.

కమిషనర్ గారూ..మాకు కలుషిత నీరే శరణ్యమా...!

4వ వార్డు ప్రజల ఆవేదన

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: మునిసిపాలిటీలో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు కలుషితంగా మారి ప్రజలు రోగాల బారిన పడే పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళ్తే మున్సిపాలిటీలోని 4వ వార్డు పరిధిలో కుళాయిల ద్వారా కలుషిత త్రాగునీరు సరఫరా అవుతుందని ఈ నీరు త్రాగడం వలన రోగాల బారిన పడి వాంతులు, విరోచనాలతో అనారోగ్యం పాలవ్వాల్సి వస్తుందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ వారు కొళాయిలు విడిచి పెట్టినప్పుడు ముందుగా మురుగునీరు కుళాయిల ద్వారా సరఫరా అవుతుందని, కొళాయి పైపు లైన్లోకి మురుగునీటి కాలువనీరు మిళితమై కొళాయిల ద్వారా వస్తుందని, ఈ విధంగా మురుగునీరు రావటంతో కొళాయి నీరు పట్టుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందన్నారు. మున్సిపల్ అధికా రులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్ని మార్లు విన్నవించినా కనీసం ఈ ప్రాంతం లోని పైపులైన్ల పరిస్థితిని పరిశీలిం చేందుకు ఒక్క అధికారి గాని, ప్రజా ప్రతినిధి గాని రావడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పరిశీలించి ఈ ప్రాంత ప్రజలకు సురక్షితమైన నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని లేని యెడల మురుగునీటితో నిరసన తెలిపేందుకు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుందని మహిళలు హెచ్చరించారు.

వెంకటేశ్వర పశు వైద్య విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బెలగాం : ఫిబ్రవరి 3వ తేదీ నుండి శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని కోరుతూ ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు శుక్రవారం పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విద్యాలయ అనుబంధ కాలేజీలైన తిరుపతి, పొద్దుటూరు, గన్నవరం, గరివిడి విద్యార్థులు ఫిబ్రవరి 3వ తేదీనుండి క్లాసులను బహిష్కరించి సమ్మెను నిర్వహిస్తూ రిలే దీక్షలు చేస్తున్నారని, వారి సమస్యలను తిరుపతిలోని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, నారా లోకేష్, తిరుపతిలోని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ దృష్టికి స్వయంగా కలిసి విన్నవించారని ప్రభుత్వం సమ్మె చేస్తున్న విద్యార్థుల ప్రతినిధులను చర్చలకు ఇంతవరకు ఆహ్వానించలేదన్నారు. విద్యార్థులు ఇంటర్న్ షిప్ చేసే సమయంలో వారికి ఇచ్చే పై ఫండ్ 2013 నుండి రూ.7,000 నుండి రూ.12,000 మాత్రమే ఉందని, జనరల్ వైద్య విద్యను చదివే విద్యార్థులకు సైఫండ్ రూ.25 వేల నుండి రూ.65,000 వరకు ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వెటర్నరీ కాలేజీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను, పశు వైద్యశాలల్లో ఖాళీగా ఉన్న పశువైద్య పోస్టులను భర్తీ చేయాలని, రూరల్ లైవ్ స్టాక్ యూనిట్లను అప్ గ్రేడ్ చేసి పశు వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సింహాద్రి, కిరణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రవికుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయ పంటల పరిశీలన

విశాలాంధ్ర - సీతంపేట: మండలంలోని చిన్నబగ్గ, పి.పి ఈతమానుగూడ పంచాయతీల పరిధిలో గల సంకిలి, బిల్లమడ, కే.గుమడ గ్రామాలలో 8 మంది రైతులకు కొర్రలు, రాగుల విత్తనాలపై అవగాహన కల్పించి పంటలను పరిశీలించారు. చీడపీడల నుంచి రక్షణ, సేంద్రియ వ్యవసాయ విధానాలపై ఆయా గ్రామాల రైతులకు ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ ఏడీఆర్ సైంటిస్ట్ అప్పల స్వామి (చింతపల్లి) సైంటిస్ట్ భోష్, లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎస్.భాస్కర్‌రావు, సురేష్, మోహన్, వెలుగు అసోసియేషన్ సిబ్బంది ఏరియా కో ఆర్డినేటర్లు పాలక నాగేశ్వరరావు, వసంత, కో ఆర్డినేటర్లు ఉమా లావణ్య, మిన్నారావు, మజ్జయ్య, రవికుమార్, రామయ్య పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వైద్య మరియు ఆరోగ్య శాఖ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం, పార్వతీపురం మన్యం, ఫోన్ నెంబర్.8106216679

షార్ట్ టెండర్ ప్రకటన

Rc.No.002/CSR/DMHO/2025 Dated: 28.02.2025

పార్వతీపురం జిల్లా ఆసుపత్రి నందు వైద్య పరికరాలు (బ్లడ్ బ్యాంక్ ఎక్విప్మెంట్), మరియు సికిల్ సెల్ అనీమియా పరీక్ష పరికరాలు సరఫరా చేయుటకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్ దరఖాస్తులను parvathipuram manyam. ap.gov.in వెబ్‌సైటు నుండి తేదిలు 28.02.2025 నుండి 05.03.2025 వరకు డౌన్లోడ్ చేసుకొనవలెను. టెండర్ దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరు తేది: 05.03.2025 కార్యాలయం పని దినాలలో సమయం ఉదయం 11.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు సమర్పించవలెను. మరింత సమాచారం కొరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, పార్వతీపురం మన్యం వారిని సంప్రదించగలరు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి
పార్వతీపురం మన్యం

వాస్తవ కథనాలు రాస్తే దాడులా...!

విలేకరుల మధ్య చిచ్చు పెడుతున్న నల్లరాయి మైనింగ్ మాఫియా

విశాలాంధ్ర - పాడేరు: అల్లూరి జిల్లాలో చెలరేగిపోతున్న నల్లరాయి మైనింగ్ మాఫియా, వకృతి అందాలను సర్వనాశనం చేయడమే కాకుండా కొండల్ని పిండి చేస్తున్నాయి. ఎంతో మంది ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా మృత్యువాత పడుతున్న సంఘ టనలు అనేకం చూస్తున్నాం. వాస్తవ కథనాలు రాస్తున్న జర్నలిస్టులపై మైనింగ్ మాఫియా దాడులు చేస్తూ భయభ్రాంతులను గురి చేస్తున్న పరిస్థితి నేడు నెలకొంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రానికి కూతవేటు దూరంలో గబ్బంగి పంచాయితీ దేవరపల్లి నల్లరాయి క్వారీని బినామీ పేర్లతో ఓ గిరిజనేతరుడు నిర్వహిస్తు న్నారు. ఆ క్వారీలో భారీ బ్లాస్టింగ్లు చేయడం వల్ల దుమ్ము ధూళి చుట్టు పక్క పంట పొలాలకు చేరి పంటలు సర్వనాశనం అవ్వడమే కాకుండా కురిడి మెట్ట, కొత్తబు గ్రామాలకు చెందిన పసిపిల్లలు 9 మంది, ఇద్దరు బాలింతలు, గర్భిణీలు ఒకరు మృత్యువాత పడ్డారని, ఆ భారీ బ్లాస్టింగ్ వల్ల గృహాలు పగిలిపోయి, ఇంటి సామాగ్రి నాశనమవుతున్నాయని, తక్షణమే నల్లారాయి క్వారీ నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడంతో పాటు కురిడి మెట్ట కొత్తబు గ్రామ స్తులు ధర్నాలు, నిరాసనాలు చేస్తున్నారు. అయితే వారు చేసే ధర్నాలు నిరసనలపై వార్త కథనాలు ప్రచురిస్తున్న విలేకరులపై నల్లరాయి క్వారీ నిర్వహిస్తున్న మైనింగ్ మాఫియా అనేక రకాలుగా బెదిరింపులకు తెర లేపుతుంది. సంవత్సరానికి విలేకర్ల సంఘాలకు కొంత మొత్తంలో నగదు ఇస్తున్నాం నల్లరాయి క్వారీల్లో ఎంతటి సమస్య తలెత్తిన దానిపై వార్త కథనాలు రాయకూడదని సంఘాల నాయకులతో చర్చలు జరుపుతూ హెచ్చరికలు చేస్తు భయభ్రాంతులకు నల్ల రాయి మైనింగ్ మాఫియా యజమాన్యం కొత్త తెర లేపు తున్నాయి. వాస్తవాలను వెలికి తీసి నిజాన్ని నిర్భ యంగా రాసేటటువంటి విలేకరులపై, దాడులు, భౌతిక దాడులు, భయభ్రాంతులకు గురిచేస్తూ సమాజానికి తెలియకుండా కప్పిపుచ్చే ధోరణి అవలంబిస్తోంది. కొంతమంది గిరిజన రాజకీయ నాయకులు అక్రమార్కులతో చేతులు కలిపి ఒకవైపు నల్ల రాయి క్వారీలు నిర్వహిస్తూ బాక్సైట్ గనులను తవ్వేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నారని విశ్వసనీయత సమాచారం. మన్య ప్రాంతమంతా బినామీ వ్యవస్థతో ప్రభుత్వ భూము లతో పాటు ప్రైవేట్ భూములు అన్యాక్రాంత వుతూ న్నాయి. ఐదవ షెడ్యూల్ ప్రాంతానికి సంబంధించి హక్కులు, చట్టాలను కాపాడాల్సిన అధికారులు గిరిజన రాజకీయ నాయకులు మైనింగ్ మాఫియాలతో చేతులు కలిపి మన్య ప్రాంతమే నాశనం చేయాలని చూస్తున్నారు. ఇప్పటికైనా నల్లరాయి క్వారీపై, క్వారీ నిర్వహిస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: మార్చి ఒకటవ తేదీ శనివారం నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకి జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్టు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసామని, 144 సెక్షన్ అమలు చేసామని తెలిపారు. సమస్యాత్మక కేంద్రాలలో సిసి కేమరాల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో ఇంటర్నెట్ కేంద్రాలు, జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. మాస్ కాపీయింగ్ ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను, ప్రతి కేంద్రానికి ఒక నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. సిసి కెమెరాల ద్వారా జిల్లా ప్రధాన కేంద్రం నుండి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. జేసి డా. ఎం.జే అభిషేక్ గౌడ మాట్లాడుతూ ఇప్పటికే పరీక్ష పత్రాలు ఆయా పోలిస్ స్టేషన్లకు చేరుకున్నాయని, వాటిని చీఫ్ సూపరింటెండెంట్‌లు భద్రత మధ్య తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి సమాచార సేకరణకు ఇంటర్మీడియట్ ప్రాంతీయ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్షలకు, హాల్ టికట్లకు సంబంధించిన సమాచారాన్ని 7382638698 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జేసి సూచించారు.

వైద్య సిబ్బంది చొరవతో గర్భిణిని ఆస్పత్రికి తరలింపు

విశాలాంధ్ర - జీకే వీధి: మండలంలోని జీకే వీధి పంచాయతీ వందరయ్య కొత్తగూడెం గ్రామానికి చెందిన నిండు గర్భిణీ గేమ్మెల కొసాయిను ఆసుపత్రికి తరలించేందుకు వైద్య సిబ్బంది ఎంత ప్రయత్నించినా ఆమె భర్త అడ్డుకోవడంతో కొంత వివాదం నెలకొంది. ఎట్టకేలకు అతనకి నచ్చచెప్పి ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గర్భిణీ నెలలు నిండిపోవడంతో కానుక సమయం వచ్చింది. దీంతో జీకే వీధి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది గ్రామానికి వెళ్లి గర్భిణీకి అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గర్భిణీకి వైద్యాధికారి అచ్యుతరావు వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం చింతపల్లి ప్రభుత్వాసుపత్రికి, తరువాత నర్సీపట్నం తరలించాలని వైద్యులు నిర్ణయించారు. ఇంతలోనే తన భర్త కుసోనో నిరాకరించి వారి సొంత గ్రామానికి తీసుకువెళ్లిపోయారు. మరల వారి గ్రామానికి శుక్రవారం ఉదయం జీకే వీధి వైద్యాధికారి అచ్యుతరావు, రెవెన్యూ సిబ్బంది, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి, సూపర్వైజర్, మహిళా పోలీసు, సచివాలయ సిబ్బంది చేరుకొని ఆసుపత్రికి తరలించి కాన్పు వేస్తామని గర్భిణీ స్త్రీకి అతను భర్తకు నచ్చచెప్పి ఆసుపత్రికి తరలించారు.

అరకులోయలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర - అరకులోయ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు సైన్స్ విభాగం నిర్వాహకులు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డిగ్రీ కళాశాల అధ్యాపకులు బృందం సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కే పుష్పరాజ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సైన్స్‌పై సంపూర్ణ అవగాహన పెంచుకొని గొప్ప సైంటిస్ట్‌గా ఎదిగేందుకు కృషి జరపాలని పిలుపునిచ్చారు. కళాశాల ఫిజిక్స్ విభాగాధిపతి ఎల్ఎంఎన్ గణేష్ మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28వ తేదీన సివి రామన్ ఎఫెక్ట్‌ను కనుకొనడంతో ఆ రోజు నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.కొండబాబు, ఎకనామిక్స్ అధ్యాపకులు డాక్టర్ ఎం.కృష్ణ మోహన్, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు నాగబాబు, బోటనీ అధ్యాపకులు లచ్చన్న, ఎన్ఎస్ఎస్ పీఓ విజయలక్ష్మి, అధ్యాపకులు భవాని, సోంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో 'బేబీ ఫీడింగ్ రూమ్ సౌకర్యం'

విశాలాంధ్ర - కొయ్యూరు: ప్రాథమిక వైద్య అరోగ్య కేంద్రాల్లో ఇక నుంచి బాలింతలకు వసతి సౌకర్యం ఇబ్బంది తొలగనుంది. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బేబి ఫీడింగ్ రూమ్‌ను స్థానిక రాజేంద్రపాలెం పీహెచ్‌సీలో ప్రారంభించారు. మండల కేంద్రంలో ఏదైన సమావేశాలకు హాజరై పిల్లల తల్లులకు వారి పిల్లలకు తల్లిపాలిచ్చుటకు ఇబ్బంది ఉన్న పరిస్థితి నేపథ్యంలో బిడ్డలకు తల్లి పాలిచ్చేందుకు అవసరమైన "బేబి ఫీడింగ్" రూమ్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయకుమారి, ఎంపీడీవో కెఎస్‌వి ప్రసాద్, తహసీల్దార్ ఎస్‌వి ప్రసాద్, డిటి కుమారస్వామి, అంగన్వాడీ సూపర్వేజర్ బాలమణి, పిహెచ్‌సి వైద్య సిబ్బంది సమక్షంలో ఈ బేబి పిడింగ్ రూమ్ అందుబాటులోకి తెచ్చారు.

గంజాయికి బానిసై భవిష్యత్ పాడు చేసుకోవద్దు

విశాలాంధ్ర - అనంతగిరి: గంజాయి మహమ్మారి బారినపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అరకులోయ సీఐ ఎల్.హిమగిరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలో శివలింగపురం బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డిఐజి గోపినాథ్ జెట్టి, అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఘాట్ రోడ్లో ప్రయాణం చేసేవారు తప్పనిసరిగా సేఫ్టీ మెథడ్స్‌ను పాటించాలని తెలిపారు. ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేయడం చట్టరీత్య నేరమన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస రావు, హెడ్ కానిస్టేబుల్ వైకుంతరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఫాల్గుణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మండల కేంద్రం దుంబ్రిగుడలో మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నాయకుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే ఫాల్గుణ కేకును కట్ చేశారు. నియోజక వర్గ అభివృద్ధితోపాటు గిరిజనుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేయడం దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీరాములు, వైసిపి మండల మాజీ అధ్యక్షుడు గోపాల్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గాసి పాల్గొన్నారు.

250 కిలోల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల కేంద్రంలో గల ఉరుము జంక్షన్ వద్ద స్థానిక పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 250 కిలోలు గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై షణ్ముఖరావు తెలిపారు. వాహన తనిఖీ సమయంలో ఆటోను ఆపి తనిఖీ చేయగా 8 గోనె సంచుల్లో 250 కిలోల గంజాయి గుర్తించామ న్నారు. సంగులోయ గ్రామానికి చెందిన కొండపల్లి పిన్నయ్యను అదుపులోకి తీసుకున్నామని, మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏప్రిల్ 13 నుండి నిర్మాణ రంగ సదస్సు

విశాలాంధ్ర - పాడేరు: నిర్మాణ రంగంలోని సవాళ్లు సమస్యలు, ఆ రంగంలోని భవిష్యత్తు అవకాశాలు తెలిపేలా భారతదేశంలోని ప్రముఖ అంతర్జాతీయ నిర్మాణ సామగ్రి ప్రదర్శన అయిన వైబ్రంట్ బిల్డ్‌కాన్ 2025 ఏప్రిల్ 13 నుండి 16 వరకు న్యూఢిల్లీలోని యశోభూమి ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుందని నిర్వాహకులు తెలిపారు. ప్రపంచ నిర్మాణ సామగ్రి రంగంలో భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందన్నారు. ఇది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మేక్ ఇన్ ఇండియా ఆత్మనిర్భర్ భారత్ చొరవలతో కలిసి, ప్రపంచ తయారీ కేంద్రంగా మారాలనే దేశం యొక్క దార్శనికతను బలోపేతం చేస్తుందన్నారు. భారతదేశ నిర్మాణ సామగ్రి మార్కెట్ వేగంగా విస్తరిస్తోందని, 2023 నుండి 2027 వరకు 8.5 శాతం అంచనా వేసిన సిఎజిఆర్ తో. వైబ్రంట్ బిల్డ్‌కాన్ 300 మందికి పైగా ప్రదర్శనకారులకు ఆతిథ్యం ఇస్తుందన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - చింతపల్లి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు ఆ కళాశాల ప్రధానా చార్యురాలు డాక్టర్ ఎం.విజయ భారతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చింతపల్లి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కంప్యూటర్ శిక్షణను వినియోగించుకోవాలి: ఎంపీడీఓ

విశాలాంధ్ర - కురుపాం: పాలకొండ సబ్ కలెక్టర్, సీతంపేట ఇన్చార్జ్ ఐటీడీఏ పీఓ యశ్వంత్ రెడ్డి ఆదేశాల మేరకు కురుపాం మండలంలోని నిరుద్యోగ యువతి, యువకులు నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఉమామహేశ్వరి తెలిపారు. సీతంపేట వైటీసీలో 90 రోజులు కంప్యూటర్ శిక్షణ ఇస్తూ రోజుకు 300 రూపాయలు చొప్పున ఇచ్చి భోజనం వసతి కల్పిస్తారన్నారు.

ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు గ్రామపంచాయతీ సెక్రటరీ వెల్ఫేర్ అసిస్టెంట్లు వద్ద రెండు రోజుల్లో పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ ఇస్తూ ఉద్యోగం కల్పిస్తామన్నారు.

జిల్లాలో టిబి రోగులకు నిక్షయ్ మిత్రలు సహకరించాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం: ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ (పిఎంటిబిఎంబిఎ) పథకం కింద టిబి రోగులకు పోషకాహార సహకారం అందించడానికి నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ జిల్లా పౌరులకు విజ్ఞప్తి చేశారు. టిబి రోగులకు పోషకాహార మద్దతు కోసం నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకున్నవారు నెలకు రూ.700 చొప్పున గరిష్టంగా 6 నెలల వరకు మొత్తం రూ. 4,200 ఆర్థిక సహాయం అందించవచ్చు అన్నారు. తాను స్వయంగా నిక్షయ్ మిత్రగా నమోదు చేసుకుని టిబి రోగులకు సహకారం అందిస్తున్నానని, ముఖ్యంగా ఉద్యోగులు ముందుకు వచ్చి టిబి రోగులను దత్తత తీసుకొని నిక్షయ్ మిత్రగా నమోదు చేసుకో వాలని కోరుతున్నానని, టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.వినోద్ కుమార్ మాట్లాడుతూ నిక్షయ్ మిత్రగా సహకారం టిబి రోగులకు ఎంతో అవసరం అని ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో పోషకాహార లోపం టి.బి. వ్యాధిని మరింత తీవ్రతరం చేస్తుందన్నారు. నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకోవడానికి ఆసక్తి ఉన్నవారు బ్యాంకు ఖాతా వివరాలను ఉపయోగించి విరాళాలు అందించవచ్చని ఖాతా పేరు: జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టిబి అధికారి పార్వతీపురం మన్యం, ఖాతా సంఖ్య:

0040120100 03135 ఐఎఫ్ఎస్సీ కోడ్ : UBIN0800406, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెలగాం, మెయిన్ రోడ్, పార్వతీపురం మన్యం, ఫోన్ నంబర్ : 9440365134కు టిబి రహిత పార్వతీపురం మన్యం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

శతశాతం ఫలితాల సాధన కోసం నిరంతరం కృషి

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని మరిపివలస ఎస్సీ బాలికల వసతి గృహంలో 11 మంది బాలికలు పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని, శతశాతం ఫలితాలు సాధన, మంచి మార్కులు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి జివిఎస్ గౌరీశ్వరి తెలిపారు. శుక్రవారం మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫేర్ వెల్ కార్యక్రమం సందర్భంగా వసతి గృహ విద్యార్థులతో కలసి వార్డెన్ మాట్లాడారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి గయా జుద్దీన్ ఆదేశాలు, సూచనలతోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వోలేటి తవిటి నాయుడు, ఇతర ఉపాధ్యాయులు, వసతి గృహంలో ట్యూటర్లు తర్ఫీదులో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రోటీన్లతో బలమైన రోగ నిరోధక వ్యవస్థ

విశాలాంధ్ర - పాడేరు: బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడంలో ప్రోటీన్ కీలకపాత్ర పోషిస్తుందని ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైనట్లు పోషకాహార నిపుణురాలు డాక్టర్ రోహిణి పాటిల్ తెలిపారు. ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం సందర్భంగా ఆల్మండ్ బోర్డ్ అఫ్ కాలిఫోర్నియా సహకారంతో నిర్వహించిన యూ గోవ్ కొత్త సర్వేలో ఎక్కువ మంది భారతీయులు శక్తిని అందించడంలో బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహిం చడంలో ప్రోటీన్ యొక్క ముఖ్యమైన పాత్రను గుర్తించారన్నారు. భారతదేశంలోని 17 నగరాల్లో 4,300 మంది స్పందనదారులతో నిర్వహించిన ఈ సర్వేలో ప్రతి ముగ్గురు భారతీయులలో ఇద్దరు (65 శాతం) బాదంపప్పులను అధిక ప్రోటీన్ కలిగిన స్నాక్‌గా గుర్తించారన్నారు.

వచ్చే వారం మూడు గెలాక్సీ ఎ సిరీస్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పాడేరు: వచ్చే వారం భారతదేశంలో మూడు కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేయడానికి సామ్‌సంగ్ సన్నాహాలు చేస్తోంది. గెలాక్సీ ఎ భారతదేశంలో సామ్‌సంగ్ యొక్క అత్యంత విజయవంతమైన స్మార్ట్‌ఫోన్ సిరీస్, సామ్‌సంగ్ ప్రతి సంవత్సరం లక్షలాదిగా ఈ ఫోన్లను విక్రయిస్తుంది. కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు గత సంవత్సరం విడుదల చేసిన గెలాక్సీ ఎ 35 మరియు గెలాక్సీ ఎ 55 స్మార్ట్‌ఫోన్‌లకు వారసులుగా ఉంటాయి. యువ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త డిజైన్, మెరుగైన మన్నిక, అధునాతన భద్రతను కలిగి ఉంటాయి. ఇవి సౌకర్యవంతమైన, సురక్షితమైన వినియోగదారుల అనుభవాన్ని నిర్ధారిస్తాయి.

జాప్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా సాగిన లక్ష్మణ్

విశాలాంధ్ర - చింతపల్లి/జీకే వీధి: జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా జీకే వీధి మండలం ఆంధ్రప్రభ దినపత్రిక పాత్రికేయుడు సాగిన లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాప్ జిల్లా కమిటీల నేతృత్వంలో ఏర్పాటు చేసిన జూమ్ సమావేశం ద్వారా జరిగిన జర్నలిస్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాప్ యూనియన్ 2024 - 25 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా రవీంద్రబాబు (రవితేజ), అడ్వైజర్ కమిటీ చైర్మన్‌గా ఉప్పల లక్ష్మణ్‌లు నియమితులు కాగా, అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం నుంచి సాగిన లక్ష్మణ్ రాష్ట్రఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. అల్లూరి జిల్లా తరపున జాప్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

బస్ షెల్టర్ నిర్మించండి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగిలో ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణం బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కుంజం జగన్నాథం, కొండ్ల సూరిబాబులు గురువారం డిమాండ్ చేశారు. రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ బస్ స్టాండ్ వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని స్థానిక తహశీల్దార్ అల్లు సత్యనారాయణకు గిరిజన సంఘం, ప్రజాసంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండ్ల సూరిబాబు, కుంజం జగన్నాథం మాట్లాడుతూ రాజవొమ్మంగి నుండి నర్సీపట్నం, అలాగే ఏలేశ్వరం, రంపచోడవరం వంటి ప్రాంతాలకు నిరంతరం ఇదే రహదారి మీదుగా వందలాదిమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని ప్రయాణికులకు నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా బస్సు షెల్టర్ తొలగించారని దీంతో ప్రయాణికులు ఇక్కట్లు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తహశీల్దార్ అల్లు సత్యనారాయణ హామీ ఇచ్చారు.

వ్యాధుల వ్యాప్తి కారకాలను నిర్మూలించాలి

విశాలాంధ్ర - బెలగాం: వ్యాధుల వ్యాప్తి కారకాలను నిర్మూలించాలని, దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు పార్వతీపురం మండలం పులిగుమ్మి గ్రామంలో శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వైద్య బృందంతో కలిసి గ్రామ పలు వీధుల్లో పర్యటించి ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాల నిర్వహణ తీరు గమనించారు. ఇంటి పరిసరాల్లో ప్లాస్టిక్ కంటైనర్లు, రుబ్బురోలు, కుండీలు, టైర్లు ఇలా పలు చోట్ల దోమల లార్వా ఉనికి కోసం తనిఖీ చేశారు. వ్యర్థ పదార్థాలను కాల్వల్లో వేయరాదని తద్వారా నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతాయని స్థానికులకు సూచించారు. ప్రతీ వారం వైద్య సిబ్బంది విసిహెచ్ యాప్ లో దోమల ఉత్పత్తి కారక ప్రదేశాలను గుర్తించి అప్లోడ్ చేసి సంబంధిత పంచాయతీ సెక్రటరీ ద్వారా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. బిపి,షుగరు మొదలగు దీర్ఘకాలిక రోగుల నమోదు ఎక్కువగా ఉండటాన్ని గమనించి అక్కడ వారితో మాట్లాడి మందులు

వినియోగం, ఆరోగ్య స్థితిపై అడిగి తెలుసుకున్నారు. దీర్ఘ కాలిక రోగుల ఆరోగ్యం ఏ మేరకు మెరుగు పడుతుందో వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ధనుంజయకుమార్, డెమో యోగీశ్వరరెడ్డి, ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, సూపర్వైజర్ శంకర్రావు, ఎంటిఎస్ రామకృష్ణ, వైద్య సిబ్బంది సౌజన్య తదితరులు ఉన్నారు.

రాష్ట్ర బడ్జెట్ మోసపూరితం

మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్టుగా ఉన్నదని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆరోపించారు. రాష్ట్ర మహిళలను, యువతను, రైతన్నలను, పింఛను దారులను, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలను అందరినీ వంచించే విధంగా నేటి బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. ప్రధానంగా రాష్ట్ర మహిళలకు, నిరుద్యోగ యువతీ యువకులకు, రైతన్నలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసే విధంగా ఉన్నాదన్నారు. రాష్ట్రంలో సుమారుగా 66 లక్షల పింఛన్దారులు ఉంటే వాళ్ళకి ఏడాదికి 32 వేల కోట్ల రూపాయల బడ్జెట్ అవసరం కాగా 25 - 26 బడ్జెట్లో కేవలం 27,000 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం ద్వారా భవిష్యత్తులో తప్పకుండా పింఛన్లు తొలగింపు ఉంటుందని ఈ ప్రభుత్వం చెప్పకనే చెబుతుందన్నారు.

గోశాలలో మౌలిక వసతుల కల్పనకు ముందుకువచ్చిన శ్రీనివాసరావు

విశాలాంధ్ర - పార్వతీపురం : తోటపల్లి ఆలయందగ్గరలో మంజూరైన గోశాలలో మౌలికవసతులు కల్పనకు పార్వతీపురం పట్టణానికి చెందిన గోకవరపు శ్రీనివాసరావు ముందుకువచ్చారు. నాలుగు ఎకరాలస్థలములో గోశాల మంజూరు జరిగిన సంగతి తెలిసిందే. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో నిర్మాణం చేయుట జరుగుతుంది. గోశాలకు ప్రహరీగోడ, బోరు తదితర మౌలిక వసతులు కల్పనకు శ్రీనివాసరావు ముందుకు వచ్చారు. ఈపనులు చేపట్టుటకు పూర్తిసహాయసహకారాలు అందిస్తామని చెప్పిన శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అభినందించారు. మూగ జీవాల రక్షణకు ముందుకు రావడం ముదావహమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యనిర్వహక ట్రస్టీ డి పారినాయుడు, కన్వీనర్ శ్రీరామచంద్రమూర్తి,సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర - చింతూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్ర పటానికి నివాళులు అర్పించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన నమూనాలు ఎంతో ఆసక్తిగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలకృష్ణ, ఉపాధ్యాయులు స్వాతి, రమేష్, నాగరాజు, పెంటమ్మ, సుజాత, సుబ్బయ్య, రత్తయ్య, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు భద్రయ్య,రాజు, శ్రీనివాస్, జయ, శ్రీరామ్ మహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు

సీతంపేట: గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ డే కార్యక్రమం శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు వసంత లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. నేటి ప్రపంచంలో సైన్స్, విద్యార్థులకు ఎంతో పరిజ్ఞానం అందిస్తుందని తెలిపారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధి పెంపుదల కొరకు సైన్స్ ఎగ్జిబిషన్, సైన్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యుఓ పి.అమల, ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బెలగాం: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పార్వతీపురం మండలం పెదబొండపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మద్రావు ఈశ్వర రావు, సైన్స్ ఉపాధ్యాయులు శశిధర్ కుమార్, భవానీ, దేవి ప్రసాద్, ఇందిరా కుమారి, స్టాఫ్ సెక్రటరీ అమరపు సూర్యనారాయణ సైన్స్ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల అబ్దుల్ కలాం గురించి సైన్స్ గురించి నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మూఢనమ్మకాలపై విద్యార్థినిలు వేసిన స్కిట్ అందరిని అలరించింది. కార్యక్రమంలో చంద్రవదన, మహేష్ కుమార్, దావీద్, కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, రామలింగస్వామి, జనార్ధన్ రావు, మీనాకుమారి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

సీతానగరం: మండలంలోని జోగంపేట కేజీబీవీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు నిర్వహించారు. 3 రోజుల పాటు జరిగే సైన్స్ సంబరాలను పురస్కరించుకొని సైన్స్ డ్రామా, పాటలు, డ్రాయింగ్ పోటీలు, సైన్స్ ప్రయోగాల ప్రదర్శన జరిగాయి. ఈ కార్యక్రమంలో సీతానగరం మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు పాల్గొని సైన్స్ దినోత్సవం గురించి, సైన్స్ పట్ల అవగాహనా సామర్థ్యతలను పెంచుకోవాలని, టెక్నాలజీని అభివృద్ధి పరుచుకోవాలని, విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలని చెప్పారు. ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: కొయ్యూరు మండలం డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల ఆవరణలో హెచ్ఎం ప్రభుదాస్ సివి రామన్ చిత్ర పటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. నోబెల్ గ్రహీత నిత్య జీవితంలో సైన్స్ ఈ విధంగా ఉపయోగ పడుతుందనేది వివరించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు జె.బెనర్జీ, కె.అప్పారావులు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మనిషి ఆకృతి పోలిన చిత్ర పటాన్ని ప్రదర్శించి విద్యార్థులకు బోధించారు. ప్రఖ్యాత భారత శాస్త్రవేత్త సివి రామన్ క్రాంతిపై ప్రయోగాలు చేసి రామన్ ఎఫెక్ట్ కనుకొని నోబెల్ బహుమతి పొందారో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు టీచర్స్ పాల్గొన్నారు.

కురుపాం: నేషనల్ సైన్స్ డే సందర్భంగా కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు ఎన్.రామ్ గాంధీ, ఎం.పి. ఎస్. బోస్, ఆర్.ఈశ్వరరావుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు తోట శంకరరావు జ్యోతి వెలిగించి సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు సైన్స్ ప్రాజెక్టుల తో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి ఎన్.సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

36వ రోజుకు చేరుకున్న దీక్ష

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయానికి భూములిచ్చిన బాధిత గిరిజనులు చేపట్టిన ఆందోళన దీక్ష 36వ రోజుకు చేరుకుంది. బాధిత గిరిజనులు డొంబు, రాంచందర్ మాట్లాడారు. కుటుంబీకులతో నెల రోజులుగా దీక్ష చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూ బాధితులు కుటుంబ సమేతంగా మండుటెండళ్ళు దీక్ష చేపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉద్యోగ, ఉపాధి కల్పించాలని వార కోరారు.

శరీరాకృతికి తగినట్లుగా బట్టలను కుట్టి మెప్పించేవాడే "దర్జీ"

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రతి వ్యక్తికి వారి శరీర ఆకృతికి తగినట్లుగా బట్టలను కుట్టి మెప్పించే వాడే దర్జీ (టైలర్) అని సిపిఐ పార్టీ నాయకుడు, టైలర్ షేక్ రెహ్మాన్ (బుజ్జి), మండల కో ఆప్షన్ సభ్యుడు, టైలర్ షేక్ హాజర్ వల్లి, లేడీస్ టైలర్ లు చంద్ర, శ్రీదేవి, లు అన్నారు. టైలర్స్ డే ని పురస్కరించుకొని శుక్రవారం వారు మాట్లాడుతూ సమాజంలో టైలర్స్ యొక్క పాత్ర ముఖ్యమైనది అన్నారు. ఏ వ్యక్తి ధరించిన బట్ట అయినా దర్జీ (టైలర్) చేతిలో తయారై రావాల్సిందే అన్నారు. కులమతాలకు ప్రాంతాలకతీతంగా ప్రతి ఒక్కరికి అవసరమైనవి బట్టలన్నారు. బట్టల్ని కత్తిరించి, కుట్టి అందంగా మలచిన వాడే దర్జీ అన్నారు. ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినానికి నెల రోజులు ముందు నుంచే బట్టలు కుట్టడంలో బిజీగా ఉండే దర్జీలు రెడీమేడ్ కారణంగా పల్లెల్లో పనులు తగ్గినప్పటికీ, పట్టణాలలో దర్జీలకు క్షణం తీరిక లేకుండా బట్టలు కుట్టే పని ఉంటుందన్నారు. నిత్య శ్రామికుడు దర్జీ అన్నారు. నేడు టైలర్స్ డే కారణంగా దర్జీ లందరికీ ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికల హామీలను నెరవేర్చనున్న సూపర్ బడ్జెట్

ఎమ్మెల్యే విజయచంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం: రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సూపర్ సిక్స్ పథకాలను, ఎన్నికల హామీను నెరవేర్చనున్న బడ్జెట్‌గా పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అభివర్ణించారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు కూటమిప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలుచేసేందుకు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. తల్లికి వందనం కార్యక్రమానికి ప్రభుత్వం 9,407 కోట్లు మంజూరు చేయగా, ఒక్కొక్క విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాకు 15,000 జమ చేస్తారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 6,300 కోట్లు, సామాజిక పింఛన్ల పంపిణీకి 27,518 కోట్లు, దీపం పథకానికి 2,601 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు బడ్జెట్‌లో విడుదల చేసిందన్నారు. వ్యవసాయ రంగానికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ వ్యవసాయ బడ్జెట్ ను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్‌ను 3 లక్షల కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టి, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ బడ్జెట్ రూపకల్పనచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ధన్యవాదాలు తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - సీతానగరం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జోగంపేటలోని ప్రతిభ జూనియర్ కళాశాలలలో ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేస్తూ ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీచేసింది. శనివారం మొదటిసంవత్సరం ఇంటర్మీడియట్ తెలుగు/ సంస్కృతం/ హిందీ పరీక్షను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు రెండు కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చీఫ్ సూపరింటెండెంట్‌గా ఇదే జూనియర్ కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ జి.ప్రదీప్ కుమార్‌ను నియమించగా, డిపార్ట్మెంటల్ అధికారిగా వి.కె.జి మహారాణను నియమించారు. జోగంపేట ప్రతిభా కళాశాల సిఎస్‌గా కళాశాల తెలుగు అధ్యాపకులు తప్పిట కృష్ణారావును నియమించగా, డిపార్ట్మెంటల్ అధికారిగా పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు కె.శాంతిని నియమించారు. నేడు సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 131 మంది జనరల్ స్టూడెంట్స్, 142మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ప్రతిభా కళాశాలలో 156 మంది జనరల్ స్టూడెంట్స్ పరీక్ష రాయనున్నారని సిఎస్ కృష్ణారావు తెలిపారు. ఈ రెండు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉత్తర్వులు అమలు చేసినట్లు తహసిల్దార్ ప్రసన్నకుమార్ తెలిపారు. 144సెక్షన్ సందర్భంగా ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని ఏర్పాటుచేసి విద్యార్థులకు వైద్య పరమైన అత్యవసర చికిత్స చేయడం జరుగుతుందని వైద్యులు ఉషారాణి పావనిలు తెలిపారు.

మార్చి 2న "శతర" ఆదివాసీ కవితా సంపుటి ఆవిష్కరణ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: శతర ఆదివాసి కవితా సంపుటి ఆవిష్కరణ, ప్రత్యామ్నాయ సృజనకారుల సాహిత్య సదస్సు మార్చి రెండవ తేదీన హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరుగుతుందని ప్రముఖ కవి సిరికి స్వామినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభలో సుప్రీంకోర్ట్ పూర్వ ప్రధానన్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్, ప్రముఖ కథారచయితలు జయధీర్ తిరుమలరావు, అట్టాడ అప్పలనాయుడు, కెఎన్ మల్లీశ్వరి, మల్లిపురం జగదీష్, దాసోజు లలిత పాల్గొనడం జరుగుతుందన్నారు. అనంతరం సాహిత్యసదస్సులో రెండు తెలుగు రాష్ట్రాల సాహిత్యప్రముఖులు వద్దం అనసూయ, విమలక్క ఆర్ ఎమ్. ఉమామహేశ్వరరావు పలమనేరు బాలాజీ, పల్లిపట్టు నాగరాజు డాక్టర్ జిలకర శ్రీనివాస్, సాలోమోన్ విజయకుమార్, విద్యాసాగర్ పొల్లా, మోహన్ బాబు, గుమ్మడి లక్ష్మీనారాయణ, వేంపల్లి షరీఫ్, చెలికంపల్లి కొండారెడ్డి, ఎన్ సుభాషిణి, జూగంటి జగన్నాథం, అపర్ణ తోట, ఆరెం అరుణ్ కుమార్, అనిల్ బత్తుల, అరుణాంక్ లత, ప్రా మనోజ, సురేంద్ర శీలం, అవధానం రఘుకుమార్ పాల్గొనడం జరుగుతుందన్నారు. పార్వతీపురంలోని స్నేహకళాసాహితి సాహితీసంస్థ సమర్పణలో వచ్చిన శతర ఆదివాసీ కవిత్వం హైదరాబాద్ నగరంలో ఘనంగా ఆవిష్కరణ జరగటం ముదావహమని ప్రముఖ కథారచయిత గంటేడ గౌరునాయుడు, సంస్థ కార్యదర్శి శాంతి, మల్లిపురం, చింతా అప్పలనాయుడు, పక్కి రవీంద్రనాద్, చందనపల్లి గోపాలరావు, పల్ల రోహిణీకుమార్, జియల్ పురం మండల జిల్లా విద్యాశాఖ అభినందనలు తెలిపారు.

నేటి నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు

విశాలాంధ్ర - కొయ్యూరు: నేటి నుంచి ప్రారంభమైయ్యే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కాకరపాడు (కొయ్యూరు) కాలేజి ప్రిన్సిపాల్ ఎస్.జగన్నాథరావు తెలిపారు. కొయ్యూరు మండలంలోని ఉన్న కస్తూరి భా కాలేజి, ప్రభుత్వ కాలేజితో పాటు, స్థానిక ఏపిఆర్ జూనియర్ కళాశాలకు చెందిన 179 మంది బాల, బాలికల విద్యార్థులు కాకరపాడు గురుకుల కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కాలేజి పరీక్షా కేంద్రంలో పరీక్షలు వ్రాయ నున్నట్టు చీఫ్ సుపరింటేండెంట్ ఎస్.జగన్నాథరావు నియమించారు. ఈ పరీక్షల నిర్వహణ కు డిపార్ట్ మెంట్ ఆఫీసర్ గా చింతపల్లి జూనియర్ కాలేజి లెక్చ్రరర్ ఎం. అప్పారావు ను నియమించినట్టు తెలిపారు. మార్చి 1 వ తేదీ నుంచి జరిగే ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షల్లో 179 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరై పరీక్ష రాయనున్నట్టు 7 రూముల్లో జరిపే ఈ పరీక్షలకు 8 మంది ఇన్విజిలెటర్లు నియ మించినట్టు తెలిపారు. ఫ్లేయింగ్ స్వాడ్ మరియు అడిషనల్ డిపార్ట్ మెంట్ అధికారి అవసరాన్ని బట్టి నియమిస్తారని అన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎట్టి పరిస్థితిలో సకాలంలో హాజరు కావాలని చీఫ్ సుపరింటేండెంట్ జగన్నాథరావు తెలిపారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర - కురుపాం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ సి.హెచ్.లలిత తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ శనివారం నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనికి జనరల్ విద్యార్థులు 151 మంది ఒకేషనల్ 387 మంది హాజరు కానున్నారనీ అలాగే 3వ తేదీన రెండవ సంవత్సర పరీక్షలు ప్రారంభం కానున్నాయని, రేపటి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కురుపాం,చినమేరంగి జూనియర్ కళాశాలలు గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, కెజి బివి ,ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు వ్రాయనున్నట్లు తెలిపారు.

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - బెలగాం : జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పార్వతీపురం మండలం నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్సు ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు వివిధ రకాలైన అంశాలపై మోడల్స్ ను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనను పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ముప్పిడి ప్రసాదరావు సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు ప్రదర్శనను ప్రారంభించారు. ఫైర్ ఎగ్జింగిషర్, స్మోక్ చిమ్నీ, స్మార్ట్ విలేజ్, స్మార్ట్ అగ్రికల్చర్, గ్లోబల్ వార్మింగ్ మొదలగు అంశాలకు సంబంధించిన మోడళ్లను తయారు చేసి ప్రదర్శించడం జరిగింది.

ఆరోగ్య సర్వేలు పక్కాగా నిర్వహించాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస: ఆరోగ్య సర్వేలు పక్కాగా చేపట్టి, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. నీలకంఠపురం, రావాడ రామభద్రపురం పిహెచ్‌సీలు, ఊసకొండ గ్రామంలో శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలపై ఆరా తీసి ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షల రికార్డులు తనిఖీ చేసారు. పరీక్షల నివేదికలు సకాలంలో తెలియజేయాలని ఆదేశించారు. మందుల నిల్వలు పరిశీలించి స్టాకు, వినియోగం రికార్డులు పక్కాగా నిర్వహించాలన్నారు. పీహెచ్‌సీ ప్రసవాలపై ఆరా తీశారు. అక్కడ రోగులతో మాట్లాడి వారి అనారోగ్య సమస్యలు, అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుతం కొనసాగుతున్న ఆరోగ్య సర్వేలు ఎన్సీడి, ఆర్బిఎస్కే, అంగన్వాడీ స్క్రీనింగ్‌లు ఏ మేరకు పూర్తి చేసారు, సంబంధిత వివరాలపై సమీక్షించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ లో అనుమానిత లక్షణాలతో ఎవరినైనా గుర్తించారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బిఎస్కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ విఎల్. రఘుకుమార్, వైద్యాధికారులు డా. అభినవ్, డా. శంకర్, డా. అమరసింహారెడ్డి, డిఎస్‌ఓ శంకర్ వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర - గంగవరం: జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీవో లక్ష్మణరావు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కొత్తాడలో గల కస్తూర్బా బాలిక విద్యాలయం, ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాల, గంగవరంలోని ఆశ్రమ బాలికోన్నత పాఠశాల, ఆశ్రమ బాలురు ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు ఆర్. వరలక్ష్మి, ఆర్ వి వి.సత్యనారాయణ, బి.నాగేశ్వరరావు, కేజీబీవీ విద్యాలయం ప్రత్యేక అధికారి. పద్మావతి తదితరులు ఉన్నారు.

జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లక్షణాలు లేవు

జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఎస్.మన్మధరావు

విశాలాంధ్ర - సీతానగరం/పార్వతీపురం: జిల్లాలో ఎటువంటి బర్డ్ ఫ్లూ వ్యాధి లక్షణాలు లేవని, దీనిపై ఎటువంటి ఆందోళన చెందకుండా చికెన్, గ్రుడ్డును తీసుకోవచ్చని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.మన్మధరావు చెప్పారు. ఈనెల 24న విశాలాంధ్ర దినపత్రికలో వచ్చిన బర్డ్ ఫ్లూతో మూత పడిన కోళ్ళ వ్యాపారాలు శీర్షికపై స్పందించి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని సీతానగరం, పార్వతీపురం, బలిజిపేట మండలాలో, జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లక్షణాలు లేవని ధృవీకరించబడినట్లు చెప్పారు. దీనిపై ప్రతి గ్రామ పరిధిలో అవగాహన కలిగిస్తున్నామని తెలిపారు. ఇక్కడ ప్రజలు వంటచేసే విధానంలో బాగా ఉడకబెట్టడం వలన బ్యాక్టీరియా, వైరస్ నశించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సందేహాల నివృత్తి కోసం ఉదయం 6 నుంచి రాత్రి 9లోగా రాష్ట్రంలో 0866 - 2472543, 9491168699ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.

విశాలాంధ్ర ఎఫెక్ట్

జిల్లాలో ఇంటర్ పరీక్షలకు 34 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖఅధికారి మంజుల వీణ

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలో నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు 34 పరీక్షా కేంద్రాలను ఇంటర్మీడియట్ బోర్డ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డి మంజులవీణ తెలిపారు. నేడు మొదటి సంవత్సరం పరీక్షలకు సంబంధించి జిల్లాలో 8వేల968 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. వీరిలో సాధారణ కోర్సులకు సంబంధించి 6వేల 087మంది విద్యార్థినీ విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 2వేల 881మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లా ఎగ్జామినేషన్ కమిటీతోపాటు రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పర్యవేక్షణ చేస్తాయన్నారు. ఈపరీక్షా కేంద్రాల్లో 461 సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందని, పరీక్షలను జిల్లా ఎగ్జామినేషన్ కంట్రోల్ రూమ్, రాష్ట్ర ఎగ్జామినేషన్ కంట్రోల్ రూమ్ లు పర్యవేక్షణ చేస్తుందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలున్నాయన్నారు. ఈనెల 20వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షలు

జంబ్లింగ్ తరహాలో దొరుకుతాయని, ఎక్కడ మాస్ కాపీఇంగ్ జరక్కుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్ష హాల్లోకి సెల్ఫోన్లు అనుమతించడం జరగదన్నారు. 34 పరీక్ష కేంద్రాలకు సంబంధించి 34 సెల్ ఫోన్లును సిఎస్ లకు అందజేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ఉదయం 8:30 గంటలకు చేరుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం నాడు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ప్రారంభం అవుతుందన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలో ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షల్లో 436 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.గౌరిప్రసాద్ తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ నుంచి ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే ఇప్పటికే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.

సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గల 4 ఇంటర్ కళాశాలలు సీతంపేట బాయ్స్ మరియు గర్ల్స్, సిఓఈ మల్లీ, పెద్దమడి బాయ్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో పరీక్షలు వ్రాయుటకు ఇంటర్ ప్రథమ సంవత్సరంకు సంబంధించి 495 మంది ఇందులో భాగంగా బాయ్స్, 332 గర్ల్స్ 163 అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం 463 మంది విద్యార్థులు గాను బాయ్స్ 298 గర్ల్స్ 165 మంది పరీక్షలు రాయుటకు సిద్ధంగా ఉన్నారని సంబంధిత కళాశాలలు ప్రిన్సిఫాల్స్ తెలిపారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విశాలాంధ్ర - చింతపల్లి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రదానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయ భారతి సహకారంతో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కళాశాల అధ్యాపకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ అధ్యాపకులు రవీంద్ర నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు దీనికి కారణం 1928లో డాక్టర్ సివి రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ ఈ గొప్ప ఆవిష్కరణ గౌరవించడానికి రామన్ ప్రభావం ద్వారా అతనికి 1930లో భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతితో దేశం అతనికి గౌరవించిన సందర్భాన్ని గుర్తుచేస్తూ ఈ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో జువాలజీ అధ్యాపకులైన డాక్టర్ బి.రమణ, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల డాక్టర్లు ఉన్నత విద్యకు ఎంపిక

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లాలోని 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులుగా పనిచేస్తున్న 11మంది వైద్యులు గతనెలలో జరిగిన కౌన్సిలింగులో ఉన్నతవిద్యకు ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్,జిల్లా నోడల్ అధికారి డాక్టర్ మంతిని వినోద్ కుమార్‌లు తెలిపారు. మాదలింగి పి హెచ్ సి వైద్యులు శ్రీధర్ (సర్జరీ), వీరఘట్టం పిహెచ్సి వైద్యులు ఉమా (మెడిసిన్), పెదబొండపల్లి పి హెచ్సి వైద్యులు అనూష (గైనకాలజీ), నీలకంఠాపురం పి హెచ్సీ వైద్యులు అభినవ్ (అనస్తీసియా), మొండెంఖల్ పి హెచ్సీ వైద్యులు హర్ష (పల్మనరి మెడిసిన్), గరుగుబిల్లి పి హెచ్ సి వైద్యులు సాగర్ వర్మ (ఆర్థోపెడిక్), మఠ్రిపాడు వైద్యులు సాయిచరణ్ (సర్జరీ), పెదంకలాం పి హెచ్ సి వైద్యులు రాధాకాంత్ (గైనకాలజీ), బాలేరు పి హెచ్ సి వైద్యులు దీపిక (రేడియాలజీ), తోణాం పి హెచ్ సి వైద్యులు సుజాత (మెడిసిన్), ఆర్ఆర్ బిపురం పి హెచ్ సి వైద్యులు శృతి అప్తమాలజీ ఉన్నత విద్యా కోర్సులకు ఎంపికకాగా, వారందరినీ రిలీవ్ జేస్తున్నట్లు తెలిపారు. త్వరలో వీరి స్థానంలో కొత్తవైద్యులు రానున్నారని తెలిపారు.



ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - బెలగాం : శనివారం నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్ అన్నారు. ఈమేరకు శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మంజుల వీణకు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవికుమార్ మాట్లాడుతూ రేపటినుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాసంస్థల్లో ఫ్యాన్లు మరియు లైట్లు సౌకర్యంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిసి కెమెరాల నిఘాపై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు నోటీస్ బోర్డు ద్వారా సమాచారాన్ని తెలియపరచాలని కోరారు. హాల్ టికెట్స్ ఇచ్చేముందు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

సుకుమార్ బాబుకు పదవీ విరమణ సన్మానం

విశాలాంధ్ర - బెలగాం : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నేత్ర వైద్య నిపుణులుగా మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్‌గా డాక్టర్ కొడమంచిలి సుకుమార్ బాబు విధులు నిర్వర్తిస్తూ శుక్రవారం పదవీవిరమణ పొందారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డా. జీరు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నేత్ర వైద్య విభాగం పర్యవేక్షణలో పార్వతీపురం పట్టణ మెయిన్ రోడ్ లో వున్న టివిఆర్ విలేజ్ బౌల్ హోటల్ లో సన్మాన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్. భాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ ఇతను చేసిన నేత్ర వైద్య సేవలను కొనియాడుతూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా జిల్లాలో గిరిజన, మారుమూల ప్రాంతాల్లో నేత్ర వైద్య శిబిరాలను నేత్ర వైద్య అధికారులు మరియు నేత్ర వైద్య సహాయకుల ద్వారా నిర్వహించి ఎంతో మందికి కంటి చూపు తెప్పించే భాధ్యత తీసుకొని నేత్ర వైద్య సేవలు అందించారన్నారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో వుంచినందుకు ఎంతో కృషి చేశారన్నారు. జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డా. వాగ్దేవి మట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో ఇతను చేసిన సేవలను మెచ్చుకుంటూ పదవీవిరమణ అనంతరం ఆరోగ్యవంతమైన జీవితం పొందాలని కోరారు. నేత్ర వైద్య నిపుణులు మరియు జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఓ డా. శ్యామల మట్లాడుతూ నేత్ర వైద్య విభాగంలో డాక్టరు గారి అనుభవంతో మంచి నేత్ర వైద్య సేవలు అందించి ప్రజలకు చేరువయ్యామని తెలిపారు.

జిల్లా నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి మాట్లడుతూ జిల్లా వ్యాప్తంగా నేత్ర వైద్యసేవలు అందించేందుకు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆప్తాల్మిక్ ఆఫీసర్లు మరియు ఆప్తాల్మిక్ సహాయకులకు పలుసూచనలు, మార్గదర్శకాలు అందించి ఉత్తేజంగా సేవలు అందించడానికి సహాయసహకారాలు అందించి మమ్మల్ని ప్రజలలో గుర్తింపు రావడానికి కారకులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ ఏరియా ఆసుపత్రి సూపరెంటెండెంట్ డా. జి. నాగభూషణ రావు, జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్య నిపుణులు, నేత్ర వైద్య అధికారులు, నేత్ర వైద్య సహాయకులు, జిల్లా ఆసుపత్రి సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్

విశాలాంధ్ర,పార్వతీపురం : ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల పంపిణీని శనివారం చేపట్టాలని, పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. పింఛన్ల పంపిణీ, వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణపై మండల అధికారులతో జిల్లా కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ చేసే సమయంలో పించనుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఉదయం 7 గంటల నుండి ప్రారంభించ వచ్చని ఆయన సూచించారు. ఐవిఆర్ ఎస్ కాల్స్ తదితర మార్గాల్లో ప్రభుత్వం ప్రజల నుండి స్పందన సేకరిస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో 59 కోట్ల రూపాయలను పించన్లుగా 1.48 లక్షల మందికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఇదిలా ఉండగావేసవిలో తాగునీటి ఎద్దడి ఎక్కడా తలెత్తకుండా ముందస్తుగా క్రాష్ ప్రోగ్రామ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మార్చి15నాటికి పూర్తి చేయాలన్నారు. సీతంపేట మండలంలో 10, భామిని మండలంలో 2 గ్రామాలకు తాగు నీటి ఎద్దడి రాగలదని అంచనా వేస్తున్నారని, వాటిపై తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. నీటి సరఫరాలో అత్యంత జాగ్రత్త వహించి నీటి నాణ్యతలో లోపాలు లేకుండా చూడాలని ఆయన చెప్పారు. జిల్లాలో నీటి జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణపై అజాగ్రత్త వద్దు: డాక్టర్ నరసింహ

విశాలాంధ్ర - అరకులోయ: దంత సంరక్షణపై విద్యార్థులు అజాగ్రత్తగా ఉండరాదని, దంత సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ నరసింహ అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్, రాష్ట్రీయ బాలల స్వాస్య అలాగే గీతం దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో స్థానిక కంఠాభం సుగుడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం దంత వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రొఫెసర్ డాక్టర్ నరసింహ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు దఫాలు బ్రష్ చేసుకోవాలని, అలాగే ఆహారం తీసుకునేటప్పుడు పళ్ళు మధ్యలో ఆహారం ఉండిపోతే శుభ్రపరచుకోవాలని సూచించారు. బ్రష్ కూడా రెండు మూడు నిమిషాలకు మించి చేయకూడదని తెలియజేశారు. దంతాలు శుభ్రంగా ఉంటేనే ఎటువంటి నోటి దుర్వాసన రాదని ఆయన అన్నారు. దంత వైద్య శిబిరంలో పాల్గొన్న అల్లూరు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా మాట్లాడుతూ దంత వైద్య ఆరోగ్య శిబిరాలను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య సిబ్బంది కూడా సద్వినియోగం పరుచుకోవాలని ఆయన కోరారు. చైల్డ్ ట్రాన్స్పోర్ట్ వాహనం ద్వారా దంత సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించిన బృందం ఈ వాహనం ద్వారా చికిత్స కోసం ఏరియా ఆసుపత్రులకు తరలించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. చికిత్స పూర్తయిన వెంటనే ఇదే వాహనంలో వారు చదువుకొని ఆశ్రమ పాఠశాలలకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో 205 మంది విద్యార్థినులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. 167 మంది పిల్లలకు స్కేలింగ్ చేశారు. 15 మంది పిల్లలకు ఫీలింగ్స్ కార్యక్రమం చేపట్టారు. ముగ్గురు పిల్లలకు ఎక్స్ట్రాక్షన్ చేశారు. దంత వైద్య శిబిరంలో డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ పి కోమలి, గీతం దంత వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ సిహెచ్ కమల కుమారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే కనికి నాయుడు, ప్రోగ్రాం మేనేజర్ వై కిషోర్ కుమార్, జాతీయ ఆరోగ్య మిషన్ అధికారి డాక్టర్ టిఎన్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి బడ్జెట్‌లో కేవలం 10.8% కేటాయింపులా....?

విశాలాంధ్ర - బెలగాం : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్లో విద్యారంగానికి అరకొర కేటాయింపులు చేయడం అన్యాయమని, కేవలం 10.8% కేటాయింపులు చేయడంతో ఏమాత్రం విద్యారంగ అభివృద్ధి సాధ్యం కాదని, పునరాలోచన చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జి. హృదయరాజు, ఎస్. చిరంజీవి ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాలలకు ప్రభుత్వమే విద్యుత్తు సరఫరాను భరిస్తామని తెల్పడాన్ని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. విద్యారంగాన్ని గాడిలో పెట్టాలన్నా, ఢిల్లీ మోడల్ ను మించిన ఆంధ్రా మోడల్ విద్యావ్యవస్థను రూపొందించాలన్నా కొఠారి కమీషన్ సిఫార్సుల మేరకు బడ్జెట్ లో 30% కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు.

13లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల, పెన్షనర్లకు సంబంధించి అన్ని రకాల పెండింగ్ లో ఉన్న వేల కోట్ల బకాయిల చెల్లింపులపై, 12వ పీఆర్సీ, మధ్యంతర భృతి, సిపిఎస్ ఉద్యోగులకు డిఎ ల 90% చెల్లింపులు మ్యాచింగ్ గ్రాంట్ జమ, పిఎఫ్, ఎపి జిఎల్ఐ పార్ట్ ఫైనల్స్, ఎన్క్యాష్మెంట్ ఆఫ్ ఎరెన్ లీవ్ మంజూరులను బడ్జెట్ లో ఏమాత్రం ప్రస్తావన చేయకపోవడంపై ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లకు నిరాశ ఎదురయ్యిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి కేటాయింపులపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

మార్చిలోగా రూ. 37 కోట్ల పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర,పార్వతీపురం : జాతీయ ఉపాధి హామీ కింద చేపట్టిన పనులన్ని మార్చి నెలాఖరులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ఫిబ్రవరినెలలో రూ. 26 కోట్ల మేర పనులు పూర్తిచేశారని, వాటి బిల్లులను శుక్రవారంలోగా సమర్పించాలన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఉపాధి హామీ కింద ఇచ్చిన పనులను పూర్తి చేస్తే, జిల్లాకు మరిన్ని కొత్త పనులు చేసుకునేందుకు వీలుంటుందని అన్నారు. మార్చి మాసంలో ఐటిడిఎ, పీఆర్, పిఐయు ద్వారా రూ. 37కోట్ల పనులను పూర్తిచేయాలని లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని అన్నారు. అందులో ఐటీడిఎ రూ.15 కోట్లు, పంచాయతీ రాజ్ రూ.15 కోట్లు, పిఐయు రూ.6.67 కోట్ల పనులను చేపట్టాల్సి ఉందని తేల్చిచెప్పారు. ఇచ్చిన లక్ష్యాలను శత శాతం పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందులో నిర్లక్ష్యం వహించ రాదని, బిల్లులను ఎప్పటికపుడు ఆన్ లైన్ నందు అప్ లోడ్ చేయాలని సూచించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన-4కు జిల్లా ఎంపికైందని కలెక్టర్ తెలిపారు దీని ద్వారా 250 మంది జనాభా ఉన్న గ్రామాలకు ఏడాది పొడవునా రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించబడతాయని అన్నారు. అందులో భాగంగా వాటి అంచనా లను రూపొందించి, డీపీఆర్ లను మార్చి 10లోగా సిద్ధం చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పీడి కె.రామచంద్రరావు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారి బి.చంద్రశేఖర్, పిఐయు, ఐటిడిఎ ఇంజినీరింగ్ అధికారులు, కార్యనిర్వాహక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.